విజయవంతమైన ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం చినవంక గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో డాక్టర్ రీచార్డ్ బూన్ 46 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్.చక్రధరరావు, సిబ్బంది స్టాఫ్ నర్సు పి.రూపాలక్ష్మీ, పి.లక్ష్మీదేవి, వి.ఎస్.జ్యోతి, సి.హెచ్.సోమేశ్వరరావు, ఎస్.రమణ, బి.సీతమ్మ, కె.ధనలక్ష్మీ, శ్రావణిసంధ్యలు పాల్గొన్నారు.

గత పాలకుల వైఫల్యం కారణంగానే... వెల్లువలా ప్రజా సమస్యలు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాలి : గత పాలకుల వైఫల్యం కారణంగానే. వెల్లువలా ప్రజా సమస్యలు పెద్దఎత్తున వస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలి వచ్చారు. వారి సమస్య లను మంత్రి వర్యులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభివృద్ధి మరియు సంక్షేమాన్ని అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. గ్రామాల్లో రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు అధికారులు డబ్బులు కట్టమంటున్నారని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. తల్లికి వందనం, అన్నాదాత శుఖీభ పథకం నిధులు తమ ఖాతాల్లో జమ కాలేదని మంత్రికి వివరించారు. రెండో విడతలో జమచేయడం జరిగిందని తెలిపారు. పలువు అధికారులు మంత్రికి మర్యాద పూర్వకంగా కలిసారు.

విద్యుత్తు శాఖ అధికారులతో సమీక్ష...

నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విద్యుత్తు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న రహదారుల అభివృద్ధి పనులకు ఇబ్బందులు తలెత్తు తున్నప్పుడు విద్యుత్ స్తంభాలు తొలగించాలని సూచించారు. ప్రజల నుంచి వస్తున్న విద్యుత్ సమస్యల ఫిర్యాదు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సమావేశంలో డీఈ, ఎఈలు పాల్గొన్నారు.

జీడిపప్పు రైతుల ఆర్థిక అభివృద్ధికి భరోసా : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జీడిపప్పు రైతుల ఆర్థిక అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జీడీ రైతులకు భరోసా ఇచ్చారు. పలాస ప్రాంతం జీడిపప్పుకు కేంద్ర ప్రభుత్వం వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద ప్రత్యేక గుర్తింపు ఇచ్చిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కలెక్టర్ అధ్యక్షతన జీడి రైతులు, బయర్స్, ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులుతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీడిపప్పు రైతులకు సరైన ఆదాయం రాబట్టే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, జిల్లాలోని బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా రైతులకు సులభ రుణ సదుపాయాలు కల్పించాలని, డిఆర్డిఏ ద్వారా సబ్సిడీలు మరియు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిదంగా హార్టికల్చర్ శాఖ

ద్వారా ఎరువులు, విత్తనాలు సమయానికి అందేలా కఠిన పర్యవేక్షణ ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ యూనిట్లకు విద్యుత్ శాఖతో ఉన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా 20 కిలోవాట్స్ లోడ్ కంటే తక్కువ ఉన్న యూనిట్లకు ట్రాన్స్ఫార్మర్ అవసరం లేకుండా సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జీడిపప్పు బైప్రొడక్ట్స్‌ను ఉపయోగించి రైతులకు అదనపు ఆదాయం వచ్చే అవకాశాలను కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఇతర రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన మోడల్ ఫార్మ్‌ను పరిశీలించి, వాటి అనుభవాలను జిల్లాలో అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. "మన జిల్లాలో జీడిపప్పు రైతులు మరింత లాభం పొందేలా, ప్రాసెసింగ్ యూనిట్లు బలోపేతం అయ్యేలా, విలువ ఆధారిత ఉత్పత్తులు పెరిగేలా జిల్లా పరిపాలన యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎఫ్‌పిఒగా ఏర్పడి ముందుకు వస్తే 75శాతం సబ్సిడీ కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యంగా దళారీ వ్యవస్థ లేకుండా చూడాలని, మధ్యవర్తుల నుండి ఋణం పొందవద్దని రైతులకు సూచించారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ అధికారి ఆర్ వి వి ప్రసాద్, డిఆర్డిఏ పిడి పి.కిరణ్ కుమార్, ఇండస్ట్రీస్ జీఎం జీఎం.శ్రీధర్, ఏపీఎంఐపీ పిడి శ్రీనివాసరావు, ఎల్ డి ఎం ఎం.సూర్య కిరణ్, శ్రామిక శాఖ ఉప కమిషనర్ కే దినేష్ కుమార్, ఏపీపీడీసీఎల్, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు, జీడి రైతులు, బయ్యర్స్, ప్రాసెసింగ్ యూనిట్ల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా, జాతీయ క్రీడల దినోత్సవం

విశాలాంధ్ర - నందిగాం : మండలం పెద్దతామరా పల్లి ప్రాథమిక పాఠశాలలో ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయుడు బాలక శంకరరావు ఆధ్వర్యంలో తెలుగు భాషా జాతీయ క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘ నంగా జరుపుకున్నారు. గిడుగు రామమూర్తి, హాకీ ప్లే యర్ ధ్యాన్చాంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనిత, దుర్యోధనరావు పాల్గొన్నారు.

తెలుగు వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : తెలుగు వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆయన జన్మ స్థలం పర్వతాల పేట సరుబుజ్జిలి మండలంలో గల ఆయన విగ్రహానికి లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్పర్సన్ దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడుబీ సామాజిక వేత్త ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బీసీఫ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి పిపిఎవి మండల గౌరవ అధ్యక్షులు సక్షం జిల్లా కన్వీనర్ లయన్. డా.ఎం.కె.మిశ్రో పూల దండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తవిటి నాయుడుబీ రాజుబీసి.ఆర్.పి . చిన్నారావు గ్రామ పెద్దలు మరియు విద్యార్థి -విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు గిడుగు రామమూర్తి పంతులు గారి జీవిత విశేషాలు గూర్చి వివరించారు.

చదువుతో పాటు ఆటలు పట్ల కూడా శ్రద్ధ చూపించాలి

విశాలాంధ్ర - హిరమండలం : మండలంలో గల, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, చదువుతున్న విద్యార్థులందరికీ, పాఠశాల స్థాయిలో నిర్వహించే ఆటలు పట్ల, తవిద్యార్థులందరికీ అవగాహన కల్పించాలని, మండల విద్యాశాఖ. అధికారి.2, ఎస్. దాలయ్య కోరారు. శుక్రవారం మధ్యాహ్నం, హిరమండలం ఎంఆర్‌సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన, జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వచ్చే నెలసెప్టెంబర్ మూడో తేదీన. మండలంలో గల కార్మెల్ హై స్కూల్ వద్ద, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, ఆధ్వర్యంలో మండల స్థాయి, ఆటలు పోటీల ఎంపికలను, నిర్వహించనున్నామని, ఆయన ప్రకటించారు. ఈ పోటీలకు, మండలంలో గల, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాల యాజమాన్యాలు, తమ పాఠశాల విద్యార్థులను, వివిధ విభాగాల ఆటలకే సిద్ధం చేయాలని, ఆయన కోరారు. ఇందుకు ఆయా, పాఠశాలల పీడీలు, పీఈటీలు. విద్యార్థులను సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ పోటీలు అండర్ 14 ,మరియు అండర్ 17. విభాగాల, జూనియర్, సీనియర్ విభాగాలకు చెందిన బాల, బాలికలకు, నిర్వహించాలని, ఆయన ఆదేశించారు. ఈ పోటీలకు గాను వాలీబాల్, కబడ్డీ, కోకో, షటిల్ బ్యాట్మెంట్, టెన్నిస్. యోగా చెస్, వంటి విభాగాల ఆటలకే ,విద్యార్థులను సంసిద్ధత చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా, మండల విద్యాశాఖ అధికారి, కె.రాంబాబు, ప్రముఖ భారత హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్, చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించిన, అనంతరం ధ్యాన్ చంద్ ప్రతిభను, ప్రపంచ స్థాయిలో ఆయన గుర్తింపును కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల వివిధ, ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలలు చెందిన, పిడీ. పీఈటీలు, ఎంఆర్సి సిబ్బంది. సిఆర్ఎంటిలు, ఐఈఆర్‌పి టీచర్లు పాల్గొన్నారు.

కుమారన్న, సీతారాముల స్మారక సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పలాస : అణగారిన ప్రజల ఆశాజ్యోతి, విప్లవ పోరాట యోధుడు కామ్రేడ్ కుమారన్న, ఉద్యమ సహచరుడు సీతారాముల 27వ స్మారక సభను సెప్టెంబర్ 10న పలాస మండలం పెదగంతర గ్రామంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంను జయప్రదం చేయాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండలం బొడ్డపాడు గ్రామంలో అమరవీరుల స్మారక భవనం వద్ద గోడ పత్రిక, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపైన దమనకాండను సాగుతున్న హిందూ మతోన్మాద ఫాసిజం పడగవిప్పి నాట్య మాడుతున్నదనీ ఆదివాసీలను అంతం చేసి సహజ వనరులను బహుజాతి సంస్థలకు అప్పగించడానికి ఆరెస్సెస్ బీజేపీ పాలకుల ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. ఆదివాసీలను మావోయిస్టులను నిర్దాక్షిణ్యంగా చంపుతున్న ఈ కాలంలో 27 సంవత్సరాల కిందట పలాస మండలం లొత్తూరు పంచాయతీ పెదగంతరలో కామ్రేడ్ కుమారన్నను పట్టుకుని బూటకపు ఎన్ కౌంటర్ పేరుతో కాల్చి చంపారని అన్నారు. ఆదివాసీల కోసం, పీడిత ప్రజల కోసం విప్లవమే ఆశగా శ్వాసగా జీవించిన కామ్రేడ్ కుమారన్నను ఎన్ కౌంటర్ పేరుతో హత్య చేసినప్పుడు కూడా విప్లవ ఉద్యమాన్ని ఆపడం ఎవరి తరం కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యం.యల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవ రావు, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, పార్టీ ప్రజా సంఘాల నాయకులు గొరకల బాలకృష్ణ, జుత్తు వీరాస్వామి, ఎం.వినోద్, వి పాపయ్యఆర్. మాధవరావు, ఎం.భీమారావు పి.కుసుమ, బి ఈశ్వరమ్మ యస్.జగన్, బి.గోపి, అప్పయ్య, జానకమ్మ, గీత, తాతారావు, ఎం.నారాయణ, రామారావు, లక్ష్మణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర - మందస : మండలం సొండిపూడి గ్రామంలో శుక్రవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి 19వ ఆవిర్భావ దినోత్సవంను జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులకు ఉపకరణాలు అలాగే పొత్తంగి గ్రామానికి చెందిన నిరుపేద ఇంటి బెహరా నవీన్ కుమార్ కు బ్యాటరీ ట్రై సైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నళిని శ్రీనివాస రావు,గ్రామ పెద్దలు మిస్కా మోహన్ రావు, మద్ది సురేష్ చింతడ లక్ష్మీనారాయణ అల్లుమల నారాయణ దివ్యాంగులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్.ఐ-1, ఎస్.బి.శంకరరావు అన్నారు. శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్.పి, కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక సి.ఐ, ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్.ఐ-1, సిహెచ్.దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ-2, శంకరరావు మాట్లాడుతూ పెద్దలను, తల్లితండ్రులను, గురువులను, తోటి విద్యార్థులను గౌరవించి, స్నేహ భావంతో మెలగాలన్నారు. ఈ పోటీల్లో పోలాకి, నరసన్నపేట, గుండివిల్లిపేట, గార, సింగుపురం నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గుండివిల్లిపేట గ్రామానికి చెందిన కస్తూరిబా స్కూల్‌కు చెందిన విధ్యార్థులు ప్రధమ బహుమతి కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతి, సింగుపురం గ్రామానికి చెందిన యువకులు బహుమతి గెల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, దాలినాయుడు, కోచ్, కె.నివాస్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాష, క్రీడల దినోత్సవం

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : మండలంలో పలుచోట్ల శుక్రవారం మాతృభాషా దినోత్సవం,, క్రీడల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న, ఉపాధ్యాయులు తోట భాస్కరరావు ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం క్రీడల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే సంతబొమ్మాలి ఎంజెపి పాఠశాలలో క్రీడల దినోత్సవం స్థానిక ప్రిన్సిపల్ పద్మ, పిడి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంతబొమ్మాలి ఎంపీ యూపీ మోడల్ పాఠశాలలో డాక్టర్ అంగూరు రామారావు ఆధ్వర్యంలో గిడుగు వెంకటరమణ, ధ్యాన్చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆరికివలస మహాదేవపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లకినాన వెంకటరమణ ఆధ్వర్యంలో క్రీడలు, మాతృభాషా దినోత్సవాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం గిడుగు వెంకటరమణమూర్తి ధ్యాన్చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రైల్వే స్టేషన్‌ల అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర - కవిటి : రైల్వే స్టేషన్ల అభివృద్ధికి సహకరించాలని జెడ్‌ఆర్యుసిసి సభ్యులు శ్రీనివాస్ రౌలో ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంకి వినతి అందజేసి కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం 11వ జెడ్‌ఆర్యుసిసి సమావేశంలో ఇచ్ఛాపురం, జాడుపూడి, బారువ, సోంపేట, మందస, పలాస రైల్వే స్టేషన్లలో రైళ్లు నిలుపుదల, ఆర్‌ఓబిలు, ఆర్ యుబిలు, లిఫ్టులు, ర్యాంపులు, వెయిటింగ్ షెడ్లు వంటి సమస్యలను ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంకి శ్రీనివాస్ రౌలో వివరించారు.ఈ సమస్యలు తప్పనిసరిగా పరిష్కరించాలని కోరారు. దీనిపై రైల్వే జీఎం సంతృప్తి వ్యక్తం చేసి ఈ ఆర్థిక సంవత్సరంలో పనులు పూర్తిచేస్తామని తెలిపారు.

మాజీ సర్పంచ్ భర్త రమేష్ మృతి

విశాలాంధ్ర - రణస్థలం : మండలంలో కమ్మ సిగడం పంచాయితీ మాజీ సర్పంచ్ మన్నె హేమ సుధ భర్త మన్నె రమేష్ శుక్రవారం ఉదయం అనారోగ్యంతో కమ్మసిగడాంలో మరణించారు. అంత్యక్రియలు శనివారం ఉదయం 10 గంటలకు జరుపుతారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు రమేష్ క్లాస్‌మేట్ సభ్యులు పిన్నింటి సత్యం నాయుడు, గురజాపు రాము, కెల్ల రమణ, టి.రవి తదితరులు కూడా సంతాపం వ్యక్తం చేసి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

వ్యవహారిక భాషకు వన్నే తెచ్చిన గిడుగు

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : వ్యవహారికి భాషా పితామహుడు శ్రీ గిడుగు వెంకట రామమూర్తి జయంతి ఉత్సవాలు పాతపాడు పర్వతాల పేటలో స్థానిక ప్రాథమిక పాఠశాల తరఫున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం.ఈ.ఓ. బాలరాజు, శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి నందివాడ గోవిందరావు పాల్గొన్నారు. వ్యవహారిక బాషాకు తన కవితా సరిలితో కొత్త హంగులు దిద్దిన రామ్మూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ఎస్‌ఎంసి చైర్మన్ బొగ్గు అప్పలరాజు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెండి మన్మథరావు, నీటి సంఘం చైర్మన్ చిన్నాల అప్పారావు, తెలికిపెంట ఉపాధ్యాయులు రామారావు, జెడ్.పి.హెచ్. ఎస్. కాగితాపల్లి ఎస్.ఎం.సి చైర్మన్ సన్యాసిరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం విద్యార్థుల చేత పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు యువత ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని వ్యవహారక భాషకు అడుగులు నేర్పిన గిడుగుకు ఘన నివాళులు సమర్పించుకున్నారు.

నూతన పరిశోధనలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - టెక్కలి : నూతన పరిశోధనల పై దృష్టి సారించాలని ఐతమ్ కళాశాల డైరెక్టర్ వివి నాగేశ్వరావు పేర్కొన్నారు. మండలంలోని ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశోధనల అభివృద్ధి - సాంకేతిక ఆవిష్కరణల పై, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగం నుండి విద్యార్థులను సాంకేతిక రంగంలో ప్రోత్సహించడానికి రీసెర్చ్ కాన్క్లేవ్ శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. పలు విభాగలకు చెందిన అధ్యాపకులు పాల్గొని, సాంకేతిక రంగంలో విద్యార్థులుకు ఎప్పటికప్పుడు నూతన పరిశోధనల అభివృద్ధి, కోడింగ్ విధానంలో మార్పులు, కొత్త అప్లికేషన్ లు పై దృష్టి సారించి, కొత్త భావనల పై పరిశోధనలు జరిపడానికి తగిన శిక్షణలు అందిస్తామన్నారు. ఆ శిక్షణల ను విద్యార్థులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అధ్యాపకులు కోరారు. ఈ సందర్భంగా పేపర్ ప్రెసెంటేషన్ మరియు కొత్త ప్రాజెక్ట్లలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రోత్సాహకంగా అందజేస్తామని డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్ శ్రీనివాసరావు, డీన్‌ఆర్‌అండ్డి విభాగం డాక్టర్ బట్టాచార్య, డాక్టర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయిని మృతి

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం జింకిభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం చింతా మణి శుక్రవారం ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆమె బారువ నుంచి బస్సులో వచ్చి జింకిభద్ర జంక్షన్ వద్ద బస్సు దిగుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి ఆమె గాయాలపాలయ్యారు. వెంటనే అంబు లెన్స్‌లో చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న వెంటనే ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, సర్పంచ్ ప్రతినిధి తామాడ చంద్రశేఖర్,పలువురు ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. యుక్త వయస్సులో ప్రమాదానికి గురై ఉపాధ్యాయిని మృతి చెందడం పట్ల అనేక మంది తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

గిడుగు సేవలు నేటి తరం గుర్తుంచుకోవాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : వాడుక భాషను నేటి తరానికి అందించి తెలుగు భాషకు గొప్ప ఔన్నత్యాన్ని తెచ్చిపెట్టిన గిడుగు రామమూర్తి పంతులు ఆశయాలను కొనసా గించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కొనియాడారు. శుక్రవారం ఉదయం ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంచి చిన్నారావు ఆధ్వర్యంలో ఆయన జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా కీర్తించారు. ఈ సందర్భంగా పూర్వపు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఈశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాషను ప్రజలందరికీ వాడుకభాషగా తీసుకెళ్లి ఎంతో గౌరవాన్ని పొందారని కొని ఆడారు సవర భాషకు నిఘంటువు తయారుచేసి ఆ జాతి గుండెల్లో ఆరాధ్య దైవంగా పిలిచారన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఎంవి మల్లేశ్వరరావు, జీవి నాగభూషణరావు, గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ కోశాధికారి చౌదరి సత్యనారాయణ, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ విజయకుమార్, ఉప్పల మల్లేశ్వరరావు, ఉత్తర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - టెక్కలి : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా విజయాలు సాధించి ముందుకు రాణించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ అన్నారు. మండల కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాయామ విద్య విభాగంలో హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో పాల్గొని విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ క్రీడలలో విజయం సాధించిన క్రీడాకారులని సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సతీష్ కుమార్, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ వి.ల్యూక్ పాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఇన్-చార్జ్ ఓ.కోటీశ్వరరావు, బోటనీ లెక్చరర్ ఎస్.పరమేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ బి.సత్యనారాయణ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మురుకి కాలువలు పరిశీలించిన హెల్త్ సిబ్బంది

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : శుక్రవారం సరుబుజ్జిలి మండల ప్రాథమిక ఆరోగ్య సిబ్బందితో కలిసి స్థానిక నాయకులు యండ రామారావు సరుబుజ్జిలి పంచాయితీలో మురికి కాలువలు, బావిలు పరిశీలించనట్లు తెలిపారు. ఇదివరకు సరుబుజ్జిలి పంచాయితీలో నామాల గోవిందరావు అనే వేక్తికి మలేరియా పాజిటివ్ గా రావడంతో చుట్టుపక్కల కొన్ని కుటుంబాలకు హెల్త్ సిబ్బంది బ్లడ్ టెస్టులు చేసారని, పరిసర ప్రాంతాలు పరిశీలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్, సరుబుజ్జిలి పి. హెచ్. సి. మెడికల్ ఆఫీసర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్, ఏ.ఎన్.ఎమ్., ఆశవర్కర్, స్థానిక నాయుకులు సి. హెచ్. అప్పారావు, ఎమ్.గోపాల రావు పాల్గొన్నట్లు వివరించారు.

విద్యా ప్రమాణాల పెంపే ప్రభుత్వ విధానం : ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రమాణాలను పెంపొందించి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాల వలస అభివృద్ధి పథంలో నడవాలంటే పారి శ్రామికంగా స్థిర పడాలని అందుకు ప్రజా సహకారం ఎంతో అవసర మని ఎమ్మెల్యే పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. 425 లక్షలు పీఎం ఉషా నిధు లతో డిగ్రీ కళాశాల అదనపు భవనాలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. విద్యాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణా లకు నిధులు మంజూరు చేస్తారని అన్నారు. అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి మొదట సంతకం చేసిన మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియా మకాలు చేపట్టి వారి కుటుంబాల్లో వెలుగును నింపారని అన్నారు. పరిశ్రమల స్థాపనతో ఆమదాలవలస ముఖచిత్రాన్ని మార్చేందుకు కృషి చేస్తున్నానని కొంతమంది దుష్ట శక్తులు దుష్ప్రచారాలతో పరి శ్రమ లు

రానీయకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అటువంటి వారికి ప్రజలే బుద్ధి చెప్పాలి అన్నారు. అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేందుకు పరిశ్రమలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రజా సాకారంతో పరిశ్రమలు స్థాపన జరుగుందని తద్వారా ఆమదాలవలస అభివృద్ధి పథంలో నడుస్తుం దన్నారు. పరి శ్రమల స్థాపనకు కొంతమంది తెలివితక్కువ తనంతో అడ్డుకోనే ప్రయత్నం చేస్తున్నారని వారి దుష్ప్రచా రాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. డిగ్రీ కళా శాలలో ఇప్పటికే బిఏ, బికాం కోర్సులు ఉన్నాయని కంప్యూటర్ కంప్యూటర్ టాలీ ప్రవేశ పెట్టేందుకు కృషి చేద్దామన్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం విస్తరించిదని దీనికి తోడుగా కంప్యూటర్ టాలీ ఉంటే త్వరితగతిన ఉద్యోగ ఉపాది అవకాశాలు దక్కు తాయన్నారు. మంచి విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మనకి ఉండడం అదృష్టమని తెలి పారు. యువ తకు ఉద్యోగ ఉపాది కల్పనే లక్ష్యంగా పరిశ్రమలు ఏర్పాటుకు నిరంతరం శ్రమిస్తు న్నారని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎస్.స్వామి అధ్య క్షతన జరిగిన సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైరపర్సన్ తమ్మినేని గీతాసాగర్, జిల్లా మహిళ అధ్య క్షులు తమ్మినేని సుజాత, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ప్రతినిధి డాక్టర్ చాపర సుధాకర్, రాష్ట్ర కళింగ కార్పొ రేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ పిఎసియస్. అధ్యక్షులు శిమ్మ మాధవి పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళీ ధర్రావు. కమీషనర్ తమ్మినేని రవి కార్యనిర్వహక ఇంజనీర్ బి.రామకృష్ణ కాంట్రాక్టర్ పివియస్ సూర్యనారాయణ, టిడిపి నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

577వ రోజుకు చేరిన నిత్య అన్న ప్రసాద వితరణ

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలసలో నిత్యఅన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో 577వ రోజుకు చేరింది. కరోనా కష్టకాలం నుంచి ఇప్పటివరకు లైన్ డాక్టర్ గుడ్ల అప్పల నరసింహులు (బాబు) ఆధ్వర్యంలో మిత్ర బృందం నిత్యం అన్న ప్రసాద విత్తరణ చేస్తున్నారు. శుక్రవారం ఆమదాలవలస నియోజకవర్గ సమాజ సేవకుడు అయిన కాంగ్రెస్ నాయకుడు సనపల అన్నాజీరావు (కొర్లకోట) పుట్టినరోజు సందర్భంగా 35 మందికి అన్న సమర్పణ, స్వీట్ మరియు పులిహోర పంపిణీ చేయడం జరిగింది. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహి స్తున్నామని నిర్వాహకులు తెలిపారు. పేదలకు ఆహారాన్ని అందించే దాతలకు ఆ దేవుని దీవెనలు కలకాలం ఆ కుటుంబానికి ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

సర్టిఫికెట్లు పోయినవి

నేను ధర్మవరపు రేణుక, D/o వెంకట్రావు. నా 10వ తరగతి, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు తేదీ 01-08-2025 ఉదయం సుమారు 7 గంటలకు శ్రీకాకుళం బలగ జంక్షన్ నుండి సెవెన్ రోడ్ జంక్షన్ వెళ్ళే దారిలో ఆటోలో ప్రయాణిస్తు న్నప్పుడు పడిపోయాయి. ఎవరికైనా దొరికిన యెడల దయచేసి క్రింది ఫోన్‌నంబర్‌కి సంప్రదించగలరు.

ఫోన్ : 9440322313

విశాలాంధ్ర
పేజి : 2
శ్రీకాకుళం
శనివారం 30, ఆగస్టు, 2025

అమ్మ భాష అమృతం లాంటిది

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : మండలంలో కోవిలాం ఎంపీయుపి పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల గజపతిరావు మాట్లాడుతూ అమ్మ భాష అమృతం లాంటిదని కొనియాడారు అయినా పరిపాలకులు అనేక ప్రయోగాలు చేసి తెలుగు ను నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తెలుగు భాష ఉపాధ్యాయలను నియమించి తెలుగును ప్రోత్స హించాలని అమ్మ ఒడి నుండి నేర్చుకున్న భాష వల్ల భావ వ్యక్తీకరణ బాగుంటుందని ఉపాధి కోసం ఎన్ని భాషలు నేర్చుకున్న మాతృభాషను నిర్లక్ష్యం చేయరాదని పిలుపునిచ్చారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పెద్దకోట వెంకటరావు, డి.వెంకట లక్ష్మి పెద్ద కోట శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ భాషను కాపాడుకుందాం

బ్రిలియంట్ ప్రిన్సిపల్ శోభారాణి

విశాలాంధ్ర - టెక్కలి : అమ్మ భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపల్ శోభారాణి పేర్కొన్నారు. మేజర్ పంచాయతీలో స్థానిక శ్రీనివాస్ నగర్ సమీపంలో ఉన్న బ్రిలియంట్ స్కూల్ లో తెలుగు భాష దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగు భాష గొప్పతనాన్ని తెలుపుతూ విద్యార్థులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు భాష మనకు అమ్మ నేర్పిన భాష అని అన్నారు. విద్యతోపాటు క్రీడల్లో కూడా చక్కగా రాణించాలని తెలిపారు. తెలుగు భాష గొప్పతనాన్ని గురించి, వివిధ క్రీడల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం స్కూల్లో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మల్లేశ్వరరావు కు, వ్యాయమ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కమల కు ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాచీన కవుల ఘోష..

మన తెలుగు భాష

విశాలాంధ్ర - నరసన్నపేట : ప్రాచీన కవుల ఘోష..మన తెలుగు భాష అని సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వకుళ రత్నమాల అన్నారు. శుక్రవారం స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు పలు రకాల పిరమిడ్లును వేశారు. అలాగే తెలుగు లఘు నాటికలు, పద్యాలు, చంధస్సు ఛార్ట్‌లో మోడల్ ద్వారా వివరించారు. ఈ సంధర్భంగా పిడి, జ్యోతిరాణిని, తెలుగు ఉపాధ్యాయురాలు, కె.సుభాషిణిని దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాష దినోత్సవం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం నగరంపల్లి - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గిడుగు రామ్మూర్తి పంతులు మరియు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయలు పీ. గజేంద్ర రావు, జే. నారాయణ రావు తెలుగు ఉపాధ్యాయులు ఎం. అప్పల రామయ్య, ఆర్. ఇంద్రసేన రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలగాన హేమారావు అధ్యక్షతన జరగగా, సిబ్బంది పాల్గొన్నారు.

పదవీ విరమణ

ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించిన ఉత్తమ విద్యే ఉపాధ్యాయులకు మంచి పేరు చేస్తాయని సర్పంచ్ గూడ గిరిజ ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలో కాశీనగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులుగా పని చేస్తున్న టి.భీమయ్య పదవీ విరమణ చేసిన సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు. ఆయన గతంలో 9 ఏళ్లు గరుడభద్ర గ్రామ పాఠశాలలో పని చేసినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాల సామగ్రిని ధ్వంసం చేసిన దుండగులు

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : మండలంలోని కొమ్ముపలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల ఆవరణలోకి చొరబడి విద్యుత్ సామాగ్రి, తలుపులు, వాటర్ పైపులు, మొక్కలు తధితర పరికరాలను ధ్వంసం చేశారు. పాఠశాల సామా గ్రిని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని పాఠశాల విధ్యాకమిటీ చైర్మన్‌లు ఆర్.చలపతిరావు, యాళ్ల బాల రాజు,గ్రామస్తులు పొన్నాన రామక్రిష్ణ మాస్టారు, పొన్నాన ధర్మారావు, పి.శ్రీనువాసరావు, ఆర్.లక్ష్మణరావు, గేదెల ఆదినారాయణ, రావాడ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు కోరుతున్నారు.

మున్సిపల్ సమావేశం నుంచి వైకాపా సభ్యులు వాకౌట్..

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపల్ సమావేశం వైసిపి సభ్యుల వాకౌట్..బైఠాయించి నిరసనలతో మున్సిపల్ సమావేశం రసాభాసగా మారింది. శుక్రవారం కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షత నిర్వహించిన కౌన్సిల్ సమావేశం నుంచి వైకాపా సభ్యులు వాకౌట్ చేశారు. అనంతరం సమావేశం కొన సాగించడంతో కోరం లేకండా చైర్మన్, కమీషనర్ ఆరుగురు టిడిపి కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారని ఆరోపిస్తూ సమావేశ మందిరం ఎదుట వైకాపా సభ్యులు బైఠాయించగా దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు, కమీషనర్ ఎన్.రామారావు సమావేశానికి కోరం ఉందని నిబంధనలు మేరకు సమావేశం నిర్వహించడం జరిగిందని సభ్యులకు వివరణ ఇచ్చారు. సమావేశం ప్రారంభంలోనే వైకాపాకు చెందిన కౌన్సిలర్లు దుర్గాశంకర్ పండా, పిచ్చక అజయ్, పి.ప్రసాద్, బెల్లాల శ్రీనులు గత సమావేశంలో తాము ఇచ్చిన డీసెంట్ పై అనంతరం జరిగిన పరిణామాలు తమకు ఇంత వరక సమాచారం ఇవ్వలేదని, దీనిపై ఏ విదమైన చర్యలు తీసుకున్నారనే విషయం సభ్యులకు ఈ సమావేశంలో సమాచారం ఇవ్వకపోతే ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ డీసెంట్ పై మూడు రోజుల్లో తమకు సమాచారం ఇవ్వాలని కొరితే నోటీసు బోర్డులో పెట్టేవారమని, దీనిని మినిట్ పుస్తకంలో రాసి, కలెక్టర్ కు పంపించడం జరిగిందన్నారు. దీనిపై వైకాపా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తు గత సమావేశంలో ఇచ్చిన డీసెంట్ కు సమాదానం లేకపోతే రావడం ఎందుకని సమావేశం నుంచి వాకౌట్ చేశారు. అనంతరం ఆరుగురు టిడిపి సభ్యులుగా సమావేశం కొనసాగించగా, దీనిని నిరసిస్తూ వైకాపా సభ్యులు సమావేశ మందరం ఎదట బైఠాయించి నిరసన తెలియజేస్తూ కోరం లేకుండా ఎలా సమావేశం నిర్వహిస్తారని కమీషనర్ ఎన్.రామారావుకు నిలదీశారు. దీనిపై కమీషనర్ సమాదానం చెబుతూ కోరంకు 11 మంది సభ్యులు అవసరమని మినిట్ పుస్తకంలో 11 మంది సభ్యులు సంతకాలు చేయడంతో కోరం సరిపోవడంతో నిబంధనల ప్రకారం చైర్మన్ అనుమతితో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతకు ముందు కో ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ మాట్లాడుతూ శనిశ్వర ఆలయం రహదారి నిర్మాణంలో మార్కెట్ యార్డు స్థలంలో రహదారి, కాలువ నిర్మాణం చేపట్టారని, అదే ప్రాంతంలో ఓ వ్యక్తి మున్సిపాలిటీ రహదారి, కాలువ స్థలం ఆక్రమించి తమకు అనుకూలంగా నిర్మాణాలు చేపడుతుంటే ఎందుకు ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనిపై చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణంపై గత మూడు నెలల క్రితమే సభ్యులు ఆమోదం తీసుకోవడం, శంకుస్థాపన చేయడం, టెండర్ ప్రక్రియ తరువాత నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ మూడు నెలలలో జరిగిన సమావేశాలలో దీనిపై సభ్యులు ప్రశ్నించకుండా ఇప్పుడు ఎందుకు ప్రశ్నిస్తారని నిలదీశారు. ఇటీవల ప్రతీ సమావేశంలో ఈ విషయం లేవనెత్తి సమావేశాలకు వైకాపా సభ్యులు వాకౌట్ చేస్తూ అభివద్ధికి అడ్డుకుంటున్నారని, అభివద్ధి కార్యక్రమాలపై రాజకీయాలు చేయడం సరికాదన్నారు. కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ మాట్లాడుతూ అభివద్ధి పనులపై విజిలెన్స్ అధికారులకు ఇతర రాష్ట్రాల వారి పేర్లుతో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై చైర్మన్, కమీషనర్ మాట్లాడుతూ గతంలోనే బుల్లు ప్రధాన్ ఫిర్యాదులు పట్టించుకోవద్దని తీర్మాణం చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగిందని నేడు ఆయన కుటుంభీకులు ఇతర రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు చేస్తున్నారని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే గౌతు శీరిష కూడా ఈ ఫిర్యాదులు పట్టించుకోవద్దని ఉన్నతాధికారులకు లేఖ రాశారని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, కౌన్సిలర్లు బోర చంద్రకళ, తంగుడు ఆశాలత, జోగ త్రివేణి, శర్వాణ గీత, మున్సిపల్ అధికారులు పా ల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో విశేష కార్యక్రమాలు

విశాలాంధ్ర - సోంపేట : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తెలుగు భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి, దివంగత ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి కార్యక్రమాలను ప్రిన్సిపాల్ ఎ.మోహనరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలుగు వ్యవహారిక భాషను విస్తృతం చేసిన రామ్మూర్తి పంతులును, హాకీలో భారతదేశానికి మంచి గుర్తింపు సాధించి తెచ్చిన ధ్యాన్‌చంద్ గూర్చివిద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పి.రజనీకుమారి, ఎ.రామినాయుడు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పలాసపురంలో : ఈ మండలం పలాసపురం గ్రామ సచివాలయంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ షన్ముఖరావు, టీడీపీ నేత బెందాళం బాబూరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజేంద్ర, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రాముని సేవాభాగ్యం ఆనంద అదృష్టం

విశాలాంధ్ర - సోంపేట : పట్టణంలోని శ్రీకోదండ రామ ఆలయం ట్రస్ట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బీన ఆనంద్ అదృష్టవంతులని శ్రీశయన చైతన్యదీపిక అధ్యక్ష, కార్యదర్శులు దేవాడ మోహనరావు, దుద్ది వీర్రాజు పేర్కొన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నేప థ్యంలో ఆనంద్‌ను దుశ్శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రాముడి సేవాభాగ్యం దొరకడం చాలా గొప్ప విషయమని అన్నారు. దశాబ్దాల నాటి ఆలయం మ రింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొదుగు కామేష్, దుద్ది శ్రీనివాస రావు, దుద్ది బాలరాజు, లోకనాధం, తడక మాధవరావు, జాక కేశవరావు, బల్ల బాబూరావు మాస్టారు, బల్ల జానకిరావు, దూగాన లోకనాధం, ఆనింగి గంగరాజు, బంజు అప్పారావు పాల్గొన్నారు.

పాముకాటుకు ఇద్దరు గురి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మండలంలో కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వేర్వేరు చోటల ఇద్దరు పాముకాటుకు గురయ్యారు. పాము కాటుకు గురైన పెద్ద మర్రిపాడు గ్రామానికి చెందిన రాజశేఖర్ (18), సుగ్గువానిపేట గ్రామానికి చెందిన డేవిడ్ రాజు (9) లకు కుటుంబ సభ్యులు హుటాహుటిన నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా స్టాఫ్ నర్స్ అమర వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళ నందిని ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం టెక్కలి జిల్లా ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. పాము కాటుకు గురైన వీరిద్దరూ ప్రాణాపాయం నుండి బయటపడటంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళా, నందిని మాట్లాడుతూ పాము కాటుకు గురైన వారు తక్షణమే వైద్యులను ఆశ్రయించాలని, ఎట్టి పరిస్థితుల్లో భూత వైద్యాన్ని నమ్మొద్దని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటుకు మందులు ఉన్నాయని సూచించారు.

ఘనంగా విగ్నేశ్వరుడు కుంకుమ పూజలు

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని స్థానిక ఎన్టీఆర్ నగర్ 7 వీధిలో గణపతి ఉత్సవాలు ఘనంగా కొన సాగుతున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో విగ్నేశ్వరుడుకు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. వినాయక చవితి సమయంలో లేదా ఇతర శుభకార్యాలలో గణపతిని కుంకుమతో పూజించి, కోరిన వస్తువులు సమర్పించి పండగలను ఘనంగా జరుపుకోవాలని, ఈ పూజల ద్వారా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ గణపతికి కోరుతూ ఈ కుంకుమ పూజలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, కమిటీ సభ్యులు శ్యాంసుందర్, గోపాల్ రావు, గణపతి, స్థానిక వీధి వాసులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో ఐదవ ర్యాంకు సాధించిన రమ్య

విశాలాంధ్ర - జలుమూరు : ఇటీవల రాష్ట్రంలో వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో నరసన్న పేట మండలం రావులవలస గ్రామానికి చెందిన ముద్దాడ రమ్య ఐదో ర్యాంకు సాధించిన సంగతి అందరికీ తెలిసిందే. రావులవలసలో మొట్టమొదటిగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన ఇప్పిలి వేణుగోపాలరావుని రమ్య దంపతులు మంగళవారం ఉదయం వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. అక్షరం నేర్పి గురువుగా మంచి విజ్ఞానాన్ని ప్రసాదించిన వేణు మాస్టర్‌కి పాదాభివందనాలని తెలిపారు. ఉపాధ్యాయురాలుగా నియమికమైన రమ్య విద్యార్థుల్ని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని గురువు దీవించారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లోకి కంబిరిగాం భూములు..!

విశాలాంధ్ర - పలాస : పలాస మండలం కంబిరిగాం భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. రైతుల పక్షాన నిలబడి 1974 నుంచి సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేసిన నిజమైన రైతులకు కన్నీళు ..బినామీ రైతులకు ఎకరాల భూములుగా మిగిలాయి. ఈ వ్యవహారంలో అధికారులు రాజకీయ నాయకులు జోక్యం ఉందనే ఆరోపణలు అప్పట్లో జోరుగా వినిపించాయి. గతంలో విలువ లేకుండా కేవలం రైతాంగానికి పనికి వచ్చే భూముల్లో జాతీయ రహదారి విస్తరణ జరగడంతో ఈ భూముల రేట్లకు రెక్కలు వచ్చాయి. సమీపంలో గల పలాస, కాశీబుగ్గకు చెందిన కొంత మంది దృష్టి విలువైన భూములపై పడింది. దీనిని ఎలాగైనా కాజేయాలని ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నాలుగు దశాబ్దాలుగా పోరాటం చేసిన రైతాంగానికి మొండి చేయి దక్కింది. భూములకు అధిక ధరలు రావడంతో ఆఘమేఘాలపై కొంత మంది రెవిన్యూ అధికారులతో, రాజకీయ నాయకులతో చేతులు కలిపి బినామీ పేర్లతో భూములను కాజేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దశాబ్దాల తరబడి కంబిరిగాం భూ వివాదం సాగడం ఎట్టకేలకు కోర్టు ఆదేశాల మేరకు 2/3 వంతు చొప్పున్న రైతులు ఇనామ్ దారులకు వైసిపి పాలనలో రెవిన్యూ యంత్రాంగం భూ పంపిణీ చేసింది. భూ పంపిణీలో తమకు అన్యాయం జరిగిందని రైతులు గతంలో ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల పక్షాన సిపిఐ పోరాటం : కంబిరిగాం రైతుల పక్షాన నిలబడి సిపిఐ చివరి వరకు పోరాడింది. చివరకు సుప్రీంకోర్టు మెట్లు కూడా ఎక్కింది. దశాబ్దాల కాలంగా సిపిఐ మద్దతుతో రైతులు ప్రజా ఉద్యమం చేపట్టారు. కామ్రేడ్ ఉప్పాడ రామారావు సారథ్యం అనంతరం అప్పటి సిపిఐ జిల్లా నాయకులు చాపర చిన్నబాబు ఆధ్వర్యంలో రైతాంగ పోరాటం ఉధృతంగా సాగింది. ఆ సమయంలో సిపిఐ జాతీయ కార్యదర్శిగా వ్యవహరించిన చంద్ర రాజేశ్వరరావు, మాజీ ఎం.పి దివంగత నేత దాసరి నాగభూషణరావు, మాజీ ఎమ్మెల్సీ భూపతి వెంకట నరసయ్య, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కొల్లి నాగేశ్వరరావు, చాపర సుందరలాల్ నాయకత్వంలో పోరాటం కొనసాగింది. జిల్లా కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు కేసులు కావడం, డాక్టర్ కె.నారాయణ పలాసలో అరెస్టు కావడం జరిగింది. వీరి పోరాట ఫలితంగా కోర్టు తీర్పు ఇరుపక్షాలకు అనుకూలంగా రావడంతో రైతులకు భూ పంపిణీకి ప్రభుత్వం తలొగ్గింది. రైతులకు న్యాయం చేయదానికి మొత్తం ఈ ప్రాంతంలో భూములతో పాటు రైతుల వివరాలు సేకరించింది. అప్పట్లో 90 మంది రైతులు ప్రస్తుతం వారి వారసులతో కలిపి 122 మంది రైతులు ఉండేవారు. వారి ఆధీనంలో మొత్తం 194.66 ఎకరాల భూమి ఉండేది. సుప్రీం కోర్టు తీర్పు మేరకు 2/3 వంతు ఇనామ్ దారులు రైతులు పంచుకోవాలని ప్రభుత్వం సూచించింది. దీనికి ఇరు వర్గాలు అంగీకరించారు. దీని ప్రకారం రైతులకు మొత్తం 129.70 ఎకరాల భూములు వచ్చాయి. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పటి ఎమ్మెల్యే గౌతు శివాజీ అధ్వర్యంలో భూ పట్టాల పంపిణీ చేస్తారనే సమయంలో ఇనామ్ దారులు మళ్లీ కోర్టును ఆశ్రయించడంతో ఆ ప్రతిపాదన మూలన పడింది. వైసీపీ ప్రభుత్వంలో భూముల పంపిణీ వ్యవహారం ప్రహాసనంగా మారింది.

కట్ చేస్తే.. కంబిరిగాం భూములు పంచుకున్న రైతులు కొంతమంది వ్యవసాయం చేస్తుండగా.. ఇనామ్ దారులు.. మరి కొంతమంది రైతులు తమ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మకాలు చేశారు. కోట్లాది రూపాయలు విలువ గల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసి వారి వద్ద ఉన్న నల్లధనంను తెల్లదనంగా మార్చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాశీబుగ్గకు చెందిన ఒక వ్యాపారి కంబిరిగాం చౌదరిల్ల వద్ద ఒక ఎకరా 40 లక్షల రూపా యలు కొనుగోలు చేసి పలాస కు చెందిన వ్యాపారికి ఎకరా భూమిని కోటి 10 లక్షలకు రూపా యలకు అమ్మకాలు జరిపినట్లు తెలుస్తోంది. ఎన్నో దశాబ్దాలుగా రైతుల పక్షాన నిలబడి పోరాటం చేసిన సిపిఐ పార్టీకి రైతులకు కనీసం కృతజ్ఞత భావం కూడా లేదని పలువురు విమర్శిస్తున్నారు. పార్టీ కార్యాలయం నిర్మాణానికి సెంట్ స్థలం కూడా రైతులు కేటాయించలేదు. అయితే తమ ఉద్యమం వలన రైతులకు న్యాయం దొరికిందని సిపిఐ పార్టీ శ్రేణులు భావిస్తుండగా. .రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కంబిరిగాం భూములు కామధేనువుగా మారింది.

పేదలందరికీ సంక్షేమ ఫలాలు

ఏఎంసీ చైర్మన్ మజ్జి శ్రీరాములనాయుడు

విశాలాంధ్ర - ఆమదాలవలస : అర్హులైన పేదవారందరికీ సంక్షేమ ఫలాలు అంద జే స్తున్నట్లు ఏఎంసీ చైర్మన్ మజ్జి శ్రీరాముల నాయుడు అన్నారు. శుక్రవారం స్మార్ట్ రైస్ కార్డులను అన్నం పేట సచివాలయం పరిధిలో అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత ఉండాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం క్యూఆర్ కోడ్ తో ఉన్న స్మార్ట్ రైస్ కార్డును ప్రతి కుటుంబానికి అందిస్తున్నట్లు తెలిపారు. అవకతవకలను అరికట్టేం దుకు కుటుంబ సభ్యులను జోడించి కొత్త కార్డులను ముద్రించి లబ్ధిదారులకు అందించడం జరుగుతుంద న్నారు. బూర్జ మండలంలోని పాలవలస, టీడీఆర్ పేట, ఏపీ పేట తదితర సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులను అందజేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ పరిదాల శ్యాంసుందర్రావు, సైలడ దుర్గారావు కరణం రామకృష్ణ జనసేన నాయకులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్యలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కాళాశాలలో తెలుగు భాషా దినోత్సవం లో భాగంగా నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా డా.బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ సహాయ ఆచార్యులు డా ఉదయ్ కిరణ్ పాల్గొని గిడుగు వెంకట రామమ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల,జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్యాబోధన మాతృభాషలో చేయడంవలన విద్యార్థికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మనం ఎంత ఉన్నత స్థితిలో ఉన్న మన మూలాలను మరవకూడన్నారు. లిపి లేని సవర భాష కు లిపిని అందించిన గొప్ప వ్యక్తి మన గిడుగు రామ్మూర్తి పంతులని అన్నారు . ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడంవలన మన భాషా,సంస్కృతల గొప్పతనం గూర్చి భావితరాలకు తెలియజేయచ్చన్నారు, కళాశాల డైరెక్టర్ బి. ఎస్ చక్రవర్తి,ప్రిన్సిపాల్ కె శివశంకర్ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి వాడుకభాష కోసం ఎంతో కృషి చేసి వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు అయ్యాడన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మన శ్రీకాకుళం జిల్లా కు చెందిన వ్యక్తిఅవడం మనఅందరి అదృష్టమన్నారు.అలాంటి గొప్ప వ్యక్తి జయంతిని తెలుగుభాషా దినోత్సవం గా జరుపుకుంటున్నాం అన్నారు. కళాశాల తెలుగు విభాగాధిపతి డి.జగన్నాథం మాట్లాడుతూ తెలుగును మరిచిపోతే అమ్మను మరిచినట్టే అన్నారు కావున విద్యార్థులందరూ మన భవిష్యత్ కు అవసరమయ్యే ఇతర భాషలతో పాటుగా తెలుగు భాషను కూడా మరవకూడదన్నారు. కార్యక్రమం అనంతరం తెలుగు బాషా దినోత్సవంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం అతిథిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.వేణు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

తేనె కన్నా తీయనిది తెలుగు భాష

విశాలాంధ్ర - పోలాకి : తేనె కన్నా తీయనైన అమ్మ భాష తెలుగును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోడూరు ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు చింతాడ లక్ష్మణ రావు అన్నారు. శుక్రవారం కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకటరామమూర్తి పంతులు మరియు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధ్బంగా లక్ష్మణ రావు మాట్లాడుతూ ఉపాధి కోసం పరాయి భాషలు నేర్చినప్పటికీ తల్లి లాంటి మాతృభాషను మర్చిపోకూడదని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు అక్షరమాలలోని "అ" ఆకృతిలో మానవహారంగా ఏర్పడి తెలుగు భాష పై గల మమకారం చాటుకోవడం అందరినీ ఆకట్టుకుంది. తెలుగు భాష గొప్పతనం మీద నిర్వహించిన వ్యాచరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాలలో విశిష్ట సేవలందిస్తున్న తెలుగు ఉపాధ్యాయులు మూల వేణుగోపాల రావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణరావు, మోహిని, వెంకటరమణ, నారాయణరావు, శ్రీ హరి రావు, శాంతి, హేమలత, జగన్, బాదాన రాజు, వేణుగోపాలరావు, రాజేశ్వరరావు, కళావతి, సూర్య కుమారి, రమాదేవి పాల్గొన్నారు.

అట్టహాసంగా గణేష్ ఉత్సవాలు

- మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం
- ప్రత్యేక మట్టి విగ్రహాన్ని తయారు చేసిన జ్యోతి హాస్పిటల్ ప్రతినిధులు
- అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు, మహా అన్నదాన కార్యక్రమాలు
- వైద్యుడు రూపంలో ఆకట్టుకున్న మట్టి వినాయకుడు

విశాలాంధ్ర - టెక్కలి : మేజర్ పంచాయతీలో స్థానిక రోటర్ నగర్ వన్ సమీపంలో ఉన్న జ్యోతి హాస్పిటల్ ప్రతినిధులు ఆధ్వర్యంలో వైద్యుడు రూపంలో ప్రత్యేక మట్టి విగ్రహాన్ని తయారు చేసి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక మట్టి విగ్రహం అందరి కళ్ళకు ఆకొట్టుకుంది. ఈ సందర్భంగా ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి, శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జ్యోతి హాస్పిటల్ ప్రతినిధులు డాక్టర్. సిగిలిపల్లి రాజశేఖర్, డాక్టర్. సిగిలిపల్లి స్రవంతి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకే ఈ మహా మట్టి వినాయక విగ్రహాన్ని ఇక్కడే వైద్యుడు రూపంలో తయారు చేసినట్లు పేర్కొన్నారు. రోగుల సమీక్షలో ప్రతిరోజు పూజలు నిర్వహించి రోగులు అందరకు నయమవ్వాలని కోరినట్లు తెలిపారు. మూడు రోజులపాటు ఘనంగా జరుగుతున్న ఉత్సవాలను ప్రత్యేక పూజలను మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు రోగులకు స్థానిక ప్రజలకు కోరారు.

ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరగాంలో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్ప తనాన్ని తెలుపుతూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణ దేవరాయలు భువన విజయం కొలువులోని కవులైన అల్లసాని పెద్దన, నంది తిమ్మన, ముక్కు దూర్జటి, తెనాలి రామకృష్ణ, పింగళి సూరన, అయ్యలరాజు రామభద్రుడు, రామరాజ భూషణుడు, అనంత మాత్యుడు, వేషధారణలతో విద్యార్థులు అలరించారు. హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్ చంద్ వేషధారణతో విద్యార్థులందరూ ఈ రెండు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూజారి హరిప్రసన్న, తెలుగు ఉపాధ్యాయినులు కె.రోజా, ఎ.కోమలి రాజేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయిని పాడి అలివేణి, ఉపాధ్యాయులు బసవ లోకనాధం, నగేష్, ఖగేష్, ఉమేష్ కుమార్, శ్రీరామ్మూర్తి, రోజారమణి, వనజాక్షి విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తపల్లి పాఠశాలలో ఘనంగా మాతృభాష, క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర - మందస : మండలం కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాతృభాష, క్రీడా దినోత్సవాన్ని ప్రధానో పాధ్యాయులు కూన వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిడుగు రామ్మూర్తి పంతులు మరియు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూల మాలలు వేసి వారు ఆయా రంగాల్లో చేసిన సేవలు గూర్చి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేసారు.అనంతరం తెలుగు ఉపాధ్యాయులు ఏ.అప్పారావు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు బి.రమేష్ లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు తెలుగు టాలెంట్ టెస్ట్ మరియు కొన్ని ఆటలపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు యస్. గణేశ్వర రావు, జి. భీమారావు, జి. జానకమ్మ, యం. లక్ష్మణ రావు, బి. పాపమ్మ, యం. చిత్రసేను. యం. దామోదరం, జి. గోపాలకృష్ణ, యస్ హారిక మరియు ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఏఎంసీ చైర్మన్‌కు పరామర్శ

విశాలాంధ్ర - లావేరు : లావేరు పంచాయతి కేశవరాయపురం గ్రామానికి చెందిన ఎచ్చెర్ల ఏఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొరను శుక్రవారం విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గము పూసపాటిరేగ మార్కెట్ కమిటీ చైర్మన్ టీడీపీ పార్లమెంటు అధికార ప్రతినిధి గేదుల గాయత్రిరాజారావు పరామర్శించారు. తోటయ్యదొర ప్రమాదవశాత్తు జారిపడిన ఘటనలో చేయి విరిగిపోవడంతో విషయం తెలుసుకుని పరామర్శించారు. ప్రమాదం వివరాలు ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటుగా రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, మధుపాడ సర్పంచ్ నల్లం అప్పారావు, తమ్మాపురం మాజీ సర్పంచ్ గురాన రామారావు, తెలుగుయువత మండల అధ్యక్షుడు నల్లం శ్రీనువాసురావు, బొంతు అప్పలనాయుడు, జనపాల రమేష్, స్థానిక నాయకులు వున్నారు.

ఫ్రీ బస్సు పథకంతో నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోండి

విశాలాంధ్ర - రణస్థలం : విశాలాంధ్ర ఉచిత బస్సు పథకం వలన ఉపాధి నష్టపోతున్న ఆటో, మ్యాక్సీ డ్రైవర్లకు భృతి ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు డిమాండ్ చేసారు. ఉచిత బస్సు పథకం వలన ఉపాధి నష్టపోతున్న ఆటో, మ్యాక్సీ డ్రైవర్లకు సంవత్సరానికి 25 వేల రూపాయలు భృతి ఇవ్వాలని, సంక్షేమ చట్టం చేయాలని కోరుతూ శుక్రవారం రణస్థలంలో ఆటో, మ్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లు రామతీర్థం జంక్షన్ నుండి తహాశీల్దారు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం ధర్నా చేసి తహాశీల్దారుకు వినతిపత్రం అందజేసారు. సిఐటియు, ఎఐటియుసి నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఫ్రీ బస్సు సౌకర్యం వలన ఆటో డ్రైవర్లు కిరాయిలు లేక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రయాణీకులకు సేవలందిస్తూ, కుటుంబాలను పోషించుకుంటున్న డ్రైవర్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన డీజిల్, పెట్రోలు, వాహన విడిభాగాలు, నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో రోజంతా ఆటో, వ్యానులు నడిపినా పూట గడవడమే కష్టంగా ఉన్న తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటోలు, వ్యానులు, జీపు డ్రైవర్లుకు ఆదాయం రాక, ప్రైవేటు ఫైనాన్సుకు వాయిదాలు కట్టలేక, కుటుంబ పోషణకు, చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డ్రైవర్లకు భారమైన థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రోడ్ టాక్స్, టోల్ ఫీజులు 30 శాతానికి తగ్గించాలి. డీజిల్ పెట్రోల్ వాహన విడి భాగాల ధరలపై వేస్తున్న జీఎస్టీ, వ్యాట్, సెస్ పన్నులు రద్దుచేసి డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి.వామనమూర్తి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే బ్యాడ్జీ కలిగిన డ్రైవర్లకు సంవత్సరానికి 15000/- రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని, పి.ఎఫ్, ఇ. ఎస్.ఐ.తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని అనారోగ్యంతో చనిపోతే 5లక్షలు, ప్రమాదంలో చనిపోతే 10లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 25000 ఆర్థిక సహాయం అందించాలని, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు కె.శివ, సిఐటియు నాయకులు వెలమల.రమణ, ఎస్.లక్ష్మణరావు, బి.రామకృష్ణ, బొంతు.లక్ష్మణరావు, చిరంజీవి ఎమ్.రాముడు, జగదీష్, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చదువు చెప్పిన చైర్‌పర్సన్

విశాలాంధ్ర - కవిటి : శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరీయ విజయమ్మ శుక్రవారం మండలంలోని బోరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 10వ తరగతి గదికి వెళ్లిన చైర్పర్సన్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి ఏ విధంగా చదివితే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు చేరుకుంటారని తెలియజేశారు. అలాగే ఇంగ్లీష్ మీడియం విద్యార్థులతో ఇంగ్లీషులో మాట్లాడి వలు సమాధానాలను రాబెట్టారు. అనంతరం హెచ్ఎం రామకృష్ణతో మాట్లాడి స్కూల్ విషయాలను అడిగి తెలుసుకున్నారు. చైర్పర్సన్ తో పాటు బోరువంక సర్పంచ్ శ్రీరాం ప్రసాద్ ఉన్నారు.

కదంబ గణపతిని దర్శించుకున్న చైర్పర్సన్...

మండలంలోనిబోరువంక గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర ఆలయం వద్ద ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వినాయక చవితి రాత్రి పూజా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కదంబ గణపతిని జిల్లా పరిషత్ చైర్పర్సన్ విజయమ్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ ఈ క్లబ్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా వినూత్న విగ్రహాలను తయారు చేస్తూ అందరి మన్ననలు పొందుతూ గ్రామానికి మండలానికి జిల్లాకి ఎంతో పేరు తీసుకువస్తున్నారని అన్నారు. అందులో భాగంగా ఇటువంటి కదంబ పుష్పాలతో వినాయకుని విగ్రహం తయారు చేసిన శిల్పి తిరుపతిని అభినందించారు. చైర్పర్సన్ తో పాటు స్థానిక సర్పంచ్ శ్రీరామ్ ప్రసాద్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కదంబ పుష్పాల గణపతి

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం బొరివంకలో ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 20వ వార్షికోత్సవ బాలగణపతి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది విభిన్న రీతిలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టిస్తూ భక్తులను ఆకట్టుకుంటున్న నిర్వాహకులు, ఈసారి ప్రత్యేకంగా కదంబ పుష్పాలతో గణపతి విగ్రహాన్ని రూపొందించారు. కదంబ పుష్పాలతో తీర్చిదిద్దిన గణనాథుడి రూపం దర్శనార్థులను మంత్రముగ్ధులను చేస్తోంది. పుష్పాలతో చేసిన అద్భుత శిల్పకళ, గణపతి విగ్రహం యొక్క సొగసు గ్రామస్థులు, భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ విగ్రహాన్ని దర్శించేందుకు సమీప గ్రామాల నుండి కూడా ప్రజలు తరలివస్తున్నారు. క్లబ్కు చెందిన ప్రముఖ శిల్పి బైరి తిరుపతి దీనిని రూపొందించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజన బృందాలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతున్నాయి. గ్రామ యువత ఉత్సాహంతో పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవ వేదికను విద్యుద్దీపాలతో, రంగురంగుల అలంకరణలతో అలంకరించారు. 20 ఏళ్ల సుదీర్ఘ సేవా ప్రయాణం లో యూత్ క్లబ్ నిర్వహించిన ఈ వినూత్న గణపతి విగ్రహం ఈసారి అందరి దృష్టిని ఆకర్షించింది. గ్రామ పెద్దలు, భక్తులు మాట్లాడుతూ.. "కదంబ పుష్పాలతో చేసిన ఈ గణపతి విగ్రహం మా జీవితంలో మరువలేని అనుభూతిని ఇచ్చింది. ఇలాంటి వినూత్న ఆలోచనలను ప్రతిసారీ ముందుకు తెస్తున్న ఉద్దానం యూత్ క్లబ్ సభ్యులు అభినందనీయులు" అని అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం శాసనమండలి సభ్యులు నర్తు రామారావు ఆయన సతీమణి మాజీ ఎంపీపీ నర్తు చామంతి దంపతులు కదంబ పుష్ప గణపతిని దర్శించుకున్నారు. బోరివంకలో జరుగుతున్న ఈ బాలగణపతి మహోత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక పండుగలా మారి, భక్తజనుల హృదయాలను తాకుతున్నాయి.

ముంపు నివారించే మార్గాలు అన్వేషంచండి

పి.యు.సి. చైర్మన్ కూన రవికుమార్

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : గతంలో వంశధార కుడికాలువ నిర్మాణానికి పూర్వం యారగాం డ్రైన్ ద్వారా వరద నీటిని వ్యవసాయ పొలాలకు వాడుకునే వారు. కుడికాలువ వచ్చాక, శ్యామలాపురం వద్ద యారాగం వరద గడ్డకు కనెక్ట్ చేసి గార మండలం వరకు నీరు అందిస్తున్నారు. అది కొన్ని మండలాలకు వరమే అయినా సరుబుజ్జిలి మండలంలో సుమారు 1000 ఎకరాల వ్యవసాయ భూములు ముంపుకు గురి అవుతున్నాయి. దీనితో ఆ ప్రాంత రైతుల గోదు వినిపించేందుకు పలువురు నాయకులు స్థానిక ఎమ్. ఎల్. ఏ. కూన రవికుమార్ ను సంప్రదించగా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేశించమని జె.ఈ. శోభన్‌ను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం సుమారు ఆరు గంటలపాటు 10 కిలోమీటర్లు స్థానిక రైతుల సహకారంతో డి. ఈ. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ముంపుకు గల కారణాలు ను అన్వేశించారు. మొత్తం ముంపు ప్రాంతాన్ని పరిశీలించామని, ముంపు నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో అవగాహనకు వచ్చామని ఎమ్. ఎల్. ఏ. కూ ప్రాజెక్ట్ ద్వారా అన్ని విషయాలు వివరిస్తామని క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటికుప్పల కోటేశ్వరరావు, వాడవలస వెంకటేశం, తులాగాపు శ్రీను, తులగాపు ధనుంజయ రావు, శ్రీరంగం రవికుమార్, ముంపు గ్రామలైన వీరభద్రపురం, బుడ్డివలస, వ్యాసుర్లపేట, తురకపేట, ఇసకల పాలెం, సింధువాడ రైతులు పాల్గొన్నారు.

గుప్పిడిపేట గ్రామస్తులు ఏకరూప దుస్తులతో ఘనంగా గణపతిపూజలు

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో గత మూడు రోజులుగా వినాయ మహోత్సవాలు సందర్భంగా గ్రామ ప్రాంతాల్లో రంగ రంగ వైభవంగా గణనాధుని పూజలు జరుపుకుంటున్నారు. శుక్రవారం మండలంలో తీర ప్రాంతమైన గుప్పెడుపేట మత్స్యకార్లు గ్రామస్తులంతా కలిసి ఒకటై ఏకరూప దుస్తులు ధరించి గ్రామంలో వినాయక చవితి పూజలు చేసారు. దీనితో ఆ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గుప్పెడుపేట, గుల్లవానిపేట, చితమానపేట తదితర గ్రామాల్లో కమిటీ సభ్యులు భక్తులకు గ్రామాల్లో అన్నప్రసాదం కల్పించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస మండలంలో గాజులకొల్లివలస, జొన్నవలస, మునగవలస గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాల్లో విద్యుత్ లైన్ల మార్పుట, నిర్వహణ పనులు నిర్వహించడం వలన ఈ అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించాలని సూచించారు.

మధ్యవర్తిత్వం ద్వారా కేసుల రాజీ సులువు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వివాదాలకు సంబంధించిన, కేసులను ఎక్కువ కాలం కొనసాగనీయకుండా మధ్యవర్తిత్వం ద్వారా సులభంగా రాజీ చేసు కోవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో ఎక్కువ కేసులు కోర్టులలో కాకుండా మధ్యవర్తిత్వం ద్వారానే పరి ష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మధ్యవర్తిత్వ న్యాయవాదులు పాల్గొన్నారు.

డీఎస్సీలో 22 ర్యాంకు సాధించిన స్రవంతికి అభినందనలు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : తాజాగా వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో బోయిన స్రవంతి 22వ ర్యాంకు సాధించారు. భర్త హరికృష్ణ ప్రోత్సాహంతో స్రవంతి ఎంతో కృత నిశ్చయంతో డి.ఎస్.సి.కి కష్టపడి ఫలితం సాధించిందని, ఆమె కృషికి టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి, కలింగ కోమట్ల రాష్ట్ర సాధికారిత కన్వీనర్ బోయిన గోవిందరాజులు అభినందించారు. స్రవంతి మరింత ఉత్సాహంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

రాష్ట్ర వైసీపీ అనుబంధ విభాగాల కమిటీ నియామకం

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్ర వైఎస్ఆర్ సిపి అనుబంధ విభాగాల కమిటీల విభాగాలలో శ్రీకాకుళంకు చెందిన పలువురు నాయ కులను పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నియామకాలు చేపట్టారు. ఈ మేరకు గురువారం కేంద్ర కమిటీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో వివిధ అనుబంధ సంస్థలలో ఆముదాలవలసకు చెందిన కొందరిని నియమించారు. స్టేట్ వాలంటరీ వింగ్ సెక్రెటరీగా అత్తులూరి రవికాంత్ (బిట్టు) నియమించారు. స్టేట్ వాలంటరీ వింగ్ జాయింట్ సెక్రటరీగా పైడి రాజా ప్రతాప్ ను, స్టేట్ కల్చరల్ వింగ్ సెక్రటరీగా పైడి నాగభూషణమును నియమించారు. అలాగే రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ కార్యదర్శిగా అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు (చిన్ని)ను, స్టేట్ బూత్ కమిటీ వింగ్ జాయింట్ సెక్రెటరీగా దుంపల శ్యామలరావును నియమించినట్లు తాడేపల్లి కార్యాలయం నుంచి అధికారిక ఆదేశాలు జారీ చేసి నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరి నియామకం పట్ల మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తమకు అందించిన బాధ్యతలను త్రికరణ శుద్ధితో నిర్వహిస్తామని తెలిపారు.

వైసీపీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా రామిరెడ్డి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం ఆకాశలకవరం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, సంతబొమ్మాళి మండలం మాజీ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, కోటబొమ్మాళి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి ని రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ నుంచి అధికారికంగా ఉత్తర్వులు అందాయని ఆయన తెలియజేశారు. పార్టీలో సీనియర్ నాయకుడుగా ఉండి, పలుమార్లు పంచాయతీ సర్పంచ్‌గా పదవులు నిర్వహించడం, పార్టీకి ఎంతో సేవలు అందించడం పట్ల అధిష్టానం గుర్తించి, తనకు పదవి బాధ్యతలు అప్పజెప్పినట్లు ఆయన తెలిపారు. తాను రాష్ట్ర విభాగం రైతు అధ్యక్షుడిగా నియమకమునకు కృషిచేసిన మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సిధిరి అప్పలరాజు, టెక్కలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ పేడాడ తిలక్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

పారదర్శక సేవలందించేందుకే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : వ్యవస్థలో పారదర్శకతను పెంచి, లబ్దిదారులు సులభంగా సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జై ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెండ మనోహర్, కాగాన మన్మధరావు, ఓమ్ని ఆనందరావు, శివ్వాల కిషోర్ బాబు, అంపిలి పోలి నాయుడు, కొమరాపు చిరంజీవి, కొయిలాపు కృష్ణమాచార్యులు, లావేటి మల్లేశ్వరరావు, సిమ్మ మోహనరావు, జమ్మి మోహనరావు, నడిపిల్లి నారాయణరావు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితర నాయకులు, కార్యకర్తలు, స్మార్ట్ కార్డ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాజమండ్రి జైల్‌లో ఎం.పి మిధున్‌రెడ్డిని కలిసిన ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - నరసన్నపేట : రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో ఉన్న వైసిపి ఎం.పి, మిధున్ రెడ్డిని శుక్రవారం శ్రీకాకుళం జిల్లా వైసిపి అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సి.ఎం, ధర్మాన కృష్ణదాస్ కలిశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ వైసిపి తరపున మిధున్‌రెడ్డికి పూర్తి మద్దతు ఉంటుందని, ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి పెద్ద ఎత్తున మద్దతు ఉండటం చూసి, ఓర్వలేక కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని కృష్ణదాస్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గం ఇంఛార్జ్, పేరాడ తిలక్ పాల్గొన్నారు.

సానెపాలెం కాదు రామపాలెం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : సానిపాలెం పేరుతోనున్న తమ గ్రామం పేరును రామపాలెంగా పేరు మార్పు చేయాలని యువకులు గ్రామస్తులు ప్రతి ఒక్కరూ వచ్చి తహాశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం స్థానిక తహాశీల్దారు కార్యాలయంలో తహాశీల్దారు పాపారావును మండలంలోని పద్ద పంచాయతీ పరిధిలో గల సానెపాలెం యువకులు, గ్రామాస్తులు కలిసి తమ గ్రామం పేరును రికార్డుల్లో రామపాలెంగా మార్చాలని విన్నవించారు. తమ గ్రామం పేరును తెలుపుటకు ఇబ్బందికరంగా ఉందని అంతేకాకుండా ఇతరుల వద్ద ప్రత్యామ్నాయంగా ఉందని కాబట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామాస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల తెలుగు భాష విభాగం ఉపన్యాసకులు జనార్ధన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి ప్రిన్సిపల్ సింహాచల నాయుడు, అధ్యాపక సిబ్బంది పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహార వ్యవహారిక భాష పితామహుడుగా, తెలుగు భాష ఉద్యమకారుడిగా, సవరభాషకు చేసిన సేవలను కొనియాడారు. గ్రాంధికంగా ఉన్న తెలుగు భాషను వ్యవహారిక భాషగా మార్చి ప్రజలు సులభంగా మాట్లాడడానికి, రాయడానికి, అవగాహన చేసుకోవడానికి ఆయన చేసిన సేవలే కారణమని అన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు భాష పట్ల సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని, భాష పై పట్టు సాధించాలని సూచించారు. అనంతరం ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. క్రీడల ఆణిముత్యం ధ్యాన్ చంద్ అని, ఒలంపిక్ క్రీడల్లో ఘనమైన ప్రతిభ కనబరిచి, బంగారు పతకాలు సాధించిన క్రీడాకారుడు ధ్యాన్ చంద్ అని ప్రిన్సిపాల్ సింహాచలం నాయుడు కొనియాడారు. ఇతర దేశాలతో జరిగిన హాకీ క్రీడల్లో ఎప్పుడు కూడా ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన ఘనత అతనికే దక్కుతుందని తెలిపారు. యువతికి ధ్యాన్చంద్ జీవితం ఆదర్శమని కొనియాడారు. ధ్యాన్ చంద్ ని ఆదర్శంగా తీసుకొని యువత క్రీడల్లో రాణించాలని, భారత ప్రతిష్టని ప్రపంచంలో చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ధ్యానచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జే పాపారావు, జీ. విష్ణుమూర్తి, పి.హరి, కే. ఉగాది నాయుడు, డి. అనసూయ, బి శ్రీను బాబు, కె. కరుణశ్రీ, డి. రమేష్, బి. అంజన, ఎల్. ఆనంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

కవిటి : కవిటి మండల కేంద్రంలోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో మాతృభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు రామ్మూర్తి, ధ్యాన్చంద్ చిత్రపటాలకు పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాదిన రాణి, జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల అలంకరణ చేశారు. అనంతరం వారి యొక్క విశిష్టతను తెలుగు టీచర్ ప్రిన్సిపాల్ బిందు మాధవి గిడిగి రామ్మూర్తి యొక్క విశిష్టత తెలుగు భాషకు అతను చేసిన కృషి గూర్చి విద్యార్థులకు తెలియజేస్తూ ప్రస్తుతం మనం మాట్లాడే వ్యవహారిక భాషను గిడుగు రామ్మూర్తి ప్రవేశ పెట్టడం జరిగిందని తెలియజేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ రమేష్ జాతీయ క్రీడా దినోత్సవం ఉద్దేశించి మాట్లాడుతూ ధ్యాన్ చంద్ ఉత్తర ప్రదేశ్ లోనిప్రయాగరాజులో 1905 ఆగస్టు 29న జన్మించి హాకీ క్రీడాకారులుగా పరిచయమై భారతదేశానికి 1928, 1932, 1936 సంవత్సరాలలో వరుసగా మూడు ఒలంపిక్స్ లో బంగారు పతకం తెచ్చిన ఘనత ధ్యాన్చంద్ దే అని తెలియజేశారు. జన్మదిన సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం భారత ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని విద్యార్థులకు తెలియజేశారు. ఇంకా ఎన్నో పథకాల తెచ్చిన ఘనత ధ్యాన్ చంద్ దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొని రాష్ట్రస్థాయి క్రీడాకారులు రమేష్ కు, తెలుగు టీచర్ ప్రిన్సిపాల్ బిందు మాధవి కి ఏవో రాణి మరియు ఉపాధ్యాయ సిబ్బంది చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా పితామహుడు, గిడుగు రామమూర్తి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు, డా.జి.రవికుమార్ మాట్లాడుతూ మాతృ భాష ద్వారా మనిషి తన హావభావాలను చక్కగా వ్యక్తీకరించగలడని, మాతృ భాష నేర్చుకున్న వ్యక్తి ఇతర భాషలు నేర్చుకోవటంలో సులభమవుతుందని తెలిపారు. పర్వతాలపేట గ్రామంలో జన్మించిన గిడుగు రామమూర్తి సవర భాషకు లిపి కనుగోవటంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, డా.పి.అన్నాజీరావు, డా.పూజా భరధ్వాజ్, త్రినాధరావు, ఢిల్లేశ్వరరావు, నాగరాజు, పవిత్ర, శ్రీవిద్య, కృష్ణవేణి, భోగేశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట : స్థానిక శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్కూల్ మేనేజ్‌మెంట్

ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు భాషకు చెందిన కవులు, కవియిత్రులు యొక్క వేషధారణలో చిన్నారి విధ్యార్థులు పలువురుని ఆకట్టుకున్నారు. అలాగే స్కూల్ విధ్యార్థులకు తెలుగులో బోధిస్తున్న ఉపాధ్యాయులకు, పిఈటి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సంధర్భంగా విధ్యార్థులకు గిడుగు రామమూర్తి చేసిన సేవలు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, వెలమల భాస్కరరావు, కరస్పాండెంట్, బోర రామారావు, కో-ఆర్డినేటర్, తర్ర సత్యన్నారాయణ, డైరక్టర్, పాగోటి లక్ష్మీ ఉన్నారు.

కవిటి : మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు విగ్రహానికి ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథం, ఎస్ఎంసి చైర్మన్ మోహన్ రావు ఉపాధ్యాయ సిబ్బంది గిడుగు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు భగవతి కృష్ణ శర్మను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు శర్మ మాట్లాడుతూ తెలుగుజాతికి గిడుగు వారు చేసిన ఎనలేని కృషి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కవిటి : గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషకు చేసిన సేవ చిరస్మరణీయమని, వ్యవహారిక భాషా వాదానికి మూలపురుషుడిగా నిలిచిన గిడుగు తెలుగు భాష గొడుగు అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేట హెచ్ఎం చిత్రి ఈశ్వరరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మాతృభాషా దినోత్సవము సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు. గిడుగు రామ్మూర్తి పంతులు జీవిత చరిత్ర మరియు తెలుగు భాష ఔన్నత్యం కోసం తెలుగు భాష స్కూల్ అసిస్టెంట్ అప్పలరాజు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులు తెలుగు స్కూల్ అసిస్టెంట్ అప్పలరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆనంగి నాగేశ్వరరావు, ఎన్ కృష్ణ, సింహాచలం, దేవరాజు, నాగమణి, మొర్రి గోపి పాల్గొన్నారు.

టెక్కలి : మేజర్ పంచాయతీలో స్థానిక మెట్ట వీధికి చెందిన సింహాద్రి రాజు అనే కళాకారుడు శుక్రవారం తెలుగు భాష దినోత్సవం సందర్భంగా సుద్ధ ముక్క పై తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి చిత్రాన్ని చెక్కాడు. ఈ విధంగా ఆయనపై ఉన్న అభిమానాన్ని తెలుగు భాష పై ఉన్న అభిమానాన్ని ప్రజలకు చూపించాడు. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా ఇలాంటి అరుదైన చిత్రాన్ని రూపొందించడంతో స్థానికులు రాజుని ప్రశంసించారు. ఇలాంటి చిత్రాలను మరెన్నో చెక్కి ఉన్నత స్థాయికి చేరాలని స్థానికులు అభినందనలు తెలుపుతున్నారు.